**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),**

**కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం,**

**అమరావతి- 522237.**

**ప్రచురణార్థము**

**తేదీ: 19.12.2025**

**అమరావతిలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన మలేసియా కంపెనీలు**

ప్రజారాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేసియా బృందం అమరావతికి చేరుకుంది. బృందంలోని సభ్యులైన మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు, మలేసియా- ఆంధ్రా బిజినెస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ & ప్రెసిడెంట్ వైబి తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియాలో ప్రముఖ సంస్థ అయిన "DHAYA MAJU INFRASTRUCTURE (ASIA)- DMIA గ్రూప్" ఫౌండర్ & గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.సుబ్రహ్మణ్యం పిళ్లై శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ ఐ.ఏ.ఎస్. గారు, సిఆర్డిఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు గారు, సిఆర్డిఏ కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, డిప్యూటీ డైరెక్టర్ & దక్షిణాసియా ఇన్వెస్ట్మెంట్ ఇన్‌ఛార్జ్ ఎం. సిద్ధార్థ వర్మ..మలేసియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. అమరావతిలో పర్యటించేందుకు గన్నవరం విమానాశ్రయంలో అడుగుపెట్టిన మలేసియా ప్రతినిధులకు సిఆర్డిఏ కమ్యూనికేషన్స్ విభాగ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.

అనంతరం రాయపూడిలోని CRDA ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ ఐఏఎస్ గారు..మలేసియా బృందంతో సమావేశమై రాజధాని అమరావతి నిర్మాణ పురోగతి గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, ఫ్రెండ్లీ పాలసీలను అడిషనల్ కమిషనర్ గారు వివరించారు. అలాగే 2026 జనవరి ప్రథమార్థంలో అమరావతిలో తమ పెట్టుబడుల కార్యాచరణపై కార్యశాల నిర్వహిస్తామని మలేసియా బృందంలోని సభ్యులు స్పష్టం చేశారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని మలేసియా బృందంలోని సభ్యులు CRDA అధికారులకు వెల్లడించారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ గారు..రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో అత్యుత్తమ మౌలిక వసతులతో నిర్మించేందుకు కృషి చేస్తున్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతవరణం ఉందని, ఇప్పటికే పలు ప్రముఖ విద్యా, వైద్య, ఆర్థిక, పర్యాటక సంస్థలు పెట్టుబడులు పెట్టి, కొన్ని సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, మిగతా సంస్థలు త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని అడిషనల్ కమిషనర్ గారు మలేసియా బృందానికి వివరించారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# అమరావతికి మలేషియా ప్రతినిధులు

- రాజధానిలో భారీగా పెట్టుబడులకు సంసిద్ధత
- సీఆర్డీఏ అధికారులతో భేటీ

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేసియా బృందం అమరావతికి చేరుకుంది. బృందం సభ్యులైన మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు, మలేసియా- ఆంధ్రా బిజినెస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ ప్రెసిడెంట్ వైబి తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియాలో ప్రముఖ సంస్థ అయిన ధయవముజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (ఆసియా)- డీఎంఐఏ గ్రూపు ఫౌండర్, గ్రూపు ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం పిళ్లై శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ, ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, సిఆర్డీఏ కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జీ రామరాజు, డిప్యూటీ డైరెక్టర్ దక్షిణాసియా ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌చార్జి ఎం సిద్ధార్థ వర్మ..మలేసియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. అమరావతిలో పర్యటించేందుకు గన్నవరం విమానాశ్రయంలో అడుగుపెట్టిన మలేసియా ప్రతినిధులకు సీఆర్డీఏ కమ్యూనికేషన్స్ విభాగ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ..మలేసియా బృందంతో సమావేశమై రాజధాని అమరావతి నిర్మాణ పురోగతిని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, ఫ్రెండ్లీ పాలసీలపై కూలంకషంగా చర్చించారు. 2026 జనవరి ప్రథమార్థంలో అమరావతిలో తమ పెట్టుబడుల కార్యాచరణపై కార్యశాల నిర్వహిస్తామని మలేసియా బృందంలోని సభ్యులు స్పష్టం చేశారు. అమరావతిలో పెట్టుబడులకు తాము సంసిద్ధంగా ఉన్నామని మలేసియా బృందంలోని సభ్యులు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ..రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో అత్యుత్తమ మౌలిక వసతులతో నిర్మించాలనే



సంకల్పంతో ఉన్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతవరణం ఉందని అదనపు కమిషనర్ భార్గవతేజ మలేషియా ప్రతినిధులకు వివరించారు. ఇప్పటికే పలు ప్రముఖ విద్యా, వైద్య, ఆర్థిక, పర్యాటక సంస్థలు పెట్టుబడులు పెట్టి, కొన్ని సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, మిగతా సంస్థలు త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని చెప్పారు. రాజధాని అమరావతిలో పెట్టుబడులకు మలేషియా ప్రతినిధి బృందం సుముఖత వ్యక్తం చేసింది.

సాక్షి

# అమరావతి పెట్టుబడులకు మలేషియా కంపెనీలు



**మలేషియా బృందంతో సమావేశమైన సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్‌తేజ**

**తాడికొండ:** రాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేషియా బృందం అమరావతికి చేరుకుంది. బృందంలోని సభ్యులైన మలేషియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు, మలేషియా-ఆంధ్రా బిజినెస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్-ప్రెసిడెంట్ వైబి తువాన్ గణపతిరావు వీరమన్, మలేషియాలో ప్రముఖ సంస్థ అయిన 'దయా మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(ఆసియా)-డీఎంఐఏ గ్రూప్ 'ఫౌండర్-గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.సుబ్రహ్మణ్యం పిళ్లై శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్‌తేజ, సీఆర్డీఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, డిప్యూటీ డైరెక్టర్-దక్షిణాసియా ఇన్వెస్ట్మెంట్ ఇన్‌చార్జ్ ఎం.సిద్ధార్థ వర్మ మలేషియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. భార్గవ్‌తేజ మలేషియా బృందంతో సమావేశమై రాజధాని అమరావతి నిర్మాణ పురోగతి గురించి వివరించారు.